కథ

# కరణేషు మంత్రి

ఆ రో౫ సాయంత్రం నాలుగింటికే ఆఫీస్‌నించి ఇంటికి వచ్చేస్తాన ఫోన్ చేసి చెప్పాడు గోపాలం. ముందుగానే సదరు ౦రవారి నోటీసు అందింది కనుక, వేడివేడి ఉల్లిపాయ పకోడీలు చేసి గోప ంం కోసం ఎదురు చూస్తున్నది భామ.

అప్పుడే ఫోన్ మోగింది. త్వరగా వ న్న పెద్దమనిషి తీరా పకోడీలు కూడా చేసేక నం టున్నాడో ఏవిటో మగడా అనుకుంటూ ఫోన్ అందుకుంది భామ.

అవతలి పక్కన గోపాలం కాదు, జ. రోజుకొక్కసారయినా భామకి ఫోన్ చేసి ళ్ళో అందరి కష్టసుఖాలు చెప్పటం, చె కో వటం- అమ్మలక్కల కబుర్లు అంటారో, కా భిరామాయణం అంటారో కానీ- అది స్తుం టుంది నీరజ.

ఈసారి నీరజ- రాధా, రాధ మొగుడు ంతా పతీ రోజూ ఎంత ఆప్యాయంగా అరుచు కుం టారో, ఎంత అన్యోన్యంగా కొట్టుకుంట రో, టీకా తాత్పర్యంతో సహా ఆశువుగా చెప ంం మొదలుపెట్టింది.

భామకి అలాటి కబుర్లు వినటం ఇష్ట లేక పోయినా, ఆ మాట పైకి చెబితే తన బం కూ తంతి తీగల మీద కన్యాకుమారి నించి కా రు దాకా బజారు పాలవుతుందని, ఏమీ అనక డా కాసేపు ఎడమ చెవీ, కాసేపు కుడి చెవీ అ డకి కార్డ్‌లెస్ ఫోన్లో అందిస్తుంటుంది. కా తే ఎడమ చెవిలోకి వచ్చిన మాటలు కుడి చె లో నించీ, కుడి చెవిలోకి వచ్చిన మాటలు మ చెవిలోనించీ, వచ్చినవి వచ్చినట్టుగా అసు టా బయటికి వెళ్లిపోతుంటాయి.

ఆవిడ మాటలకు అడ్డం వస్తూ ''ఏ గా! నాకూ మా ఆయనకీ ఎప్పుడూ పోట్లా లు రావు. మాది ఆదర్శకుటుంబం. అన్యోన ంం పత్యం. అపూర్వ సంసారం. ఒకళ్ళనొ ్యం బాగా అర్థం చేసుకుంటాం. పరస్పరం గౌ ంం చుకుంటాం. అసలు భార్యాభర్తల మధ్య ట్లా టలు ఎలా వస్తాయమ్మా... తా విడ్డూరం!'' అన్నది భామ పెద్దకళ్ళని కా పెద్దగా చేసి, నున్నటి బుగ్గమీద చూపుడు లు వేసుకుని.

ఈలోగా స్కూటర్ మీద గోపాలం రా ంం చూసి ''ఆయన వచ్చారు. మిగిలిన కథ టి సంచికలో చెప్పుకుందాం!'' అని ఫోన్ ట్టే సింది.

స్కూటర్ పార్క్ చేసి లోపలికి న గోపాలం, సరాసరి ముందు రూమ్‌లో వీ ముందర కూర్చుని, టీవీ ఆన్ చేశాడు. ఛా ల్స్ చకచకా మార్చాడు.

మొదటి వన్‌డే క్రికెట్ మేచ్. ఇండి యా ఇంగ్లాండ్‌లు ఆడుతున్న ఆట. ఇండియన్ టీమ్ బాటింగ్ చేస్తున్నది. సోఫాలో వెనక్కి ఆనుకుని, కాళ్ళు టీపాయ్ మీద పెట్టుకుని ఆట చూడ టంలో మునిగిపోయాడు.

వేడి వేడి పకోడీల ప్లేటు తెచ్చి బల్లమీద పెట్టింది భామ. ఫ్రిడ్జ్‌లోనించి వాటర్ బాటిల్ తీసి గోపాలం కాళ్ళ దగ్గర టేబుల్ మీద పెట్టి, తనూ అక్కడే కూర్చున్నది.

గోపాలం భామని పట్టించుకోకుండా క్రికెట్ మేచ్ చూస్తున్నాడు. అతని చెయ్యి మాత్రం పకోడీలని యాంత్రికంగా అతని నోటికి అంది స్తున్నది.

తామరపూలంత కళ్ళమీద తామరాకులంత రెప్పల్ని రెపరెపలాడించి, చిన్నగా దగ్గింది భామ.

గోపాలం కనురెప్పలార్పకుండా ఆటని చూస్తున్నాడు. తెండూల్కర్ బౌండరీ కొట్ట గానే సంతోషంతో చప్పట్లు కొట్టి, గుప్పెడు పకో డీలు ఒకేసారి నోట్లో వేసుకున్నాడు. అతని కళ్ళు మాత్రం టీవీ బుల్లితెరను దాటి పక్కలకి పోవటం లేదు.

భామ అతన్నే చూస్తూ నెమ్మదిగా అన్నది. ''ఇవాళ ముందుగానే వస్తున్నారని చెబితే, మీకిష్ట మని వేడి వేడి పకోడీలు చేశాను''

గోపాలం కళ్ళు భామ వేపు తిప్పకుండానే ''బాగున్నాయ్!'' అన్నాడు.

ఈలోపల లాంగ్ ఆన్లో ఫీల్డర్ పరుగెత్తు కుంటూ వెళ్ళి బౌండరీ లైన్ ముందర బంతిని ఆపటం చూసి ''వాడ్ని చూడు. ఐదు నిమి షాల్లో నాలుగు ఫోర్లు ఆపాడు. దరిద్రుడు. నిష్ఠ దరిద్రుడు'' అన్నాడు. అనేటప్పుడు కానీ, అన్న తర్వాత కానీ భామవేపు చూడలేదు గోపాలం.

భామ కవ్వింపుగా నవ్వింది. ''అతను దరి ద్రుడేం కాదు. నిష్ఠదరిద్రుడసలే కాదు. ఇంతకు ముందులా కాదు. క్రికెట్ ప్లేయర్లు డబ్బులు బాగా సంపాదిస్తున్నారు. ఆడినందుకు కొంతా. పెద్ద పెద్ద కంపెనీలకు ఎడ్వర్‌టైజ్‌మెంట్లు, ఎండార్స్‌మెంట్లూ ఇచ్చి కొంతా, దావూద్ ఇబ్రహీం పుణ్యమా అని మేచ్ ఫిక్సింగులూ, బెట్టింగులూ చేసి కొంతా... అది సరేకానీ, మా బామ్మని చూసి చాలా రోజులయింది. అసలే పెద్దదయిపోతున్నది. ఓసారి మా భీమారం వెళ్ళి చూసిరానా?'' అన్నది.

గోపాలం భామ మాటలు విన్నట్టు లేదు. టీవీ చూస్తూనే ప్లేట్లో పకోడీల కోసం చేయి జాపాడు. ప్లేటు ఖాళీగా వుండటం వల్ల చేతికి ఏవీ అందలేదు.

''పకోడీలు కొంచెమే చేశావేం. నాకిష్టమని తెలీదూ!'' అన్నాడు. అని రన్నవుట్ అవబో తున్న రాహుల్ ద్రవిడ్‌ని చూసి,

''రన్... రన్'' అని అరిచాడు.

భామ మాట్లాడకుండా కిచెన్లోకి వెళ్ళి, పకో డీల గిన్నె తెచ్చి బల్లమీద పెట్టి తనూ అక్కడే కూర్చున్నది.

గోపాలం పకోడీల గిన్నె ఒళ్ళో పెట్టుకుని తింటూ ఆట చూస్తున్నాడు.

''మీరు ముందే వస్తున్నారని ఫోన్లో చెప్ప గానే, మీకిష్టమైన పకోడీలు చేశాను'' అని చెప్పిన డైలాగే మళ్ళీ చెప్పి, ''మీతో అలా సరదాగా బజారుకి వెడదామని, నేనూ తయార య్యాను..'' అని ఎడిషనల్ డైలాగ్‌ని కూడా పూర్తి చేసింది.

ఈలోగా తెండూల్కర్ బాల్‌ని మిడ్ వికెట్ మీదుగా పైకి లేపాడు. ''సిక్స్... సిక్స్'' అని అరి చాడు గోపాలం.


ఇంగ్లీష్ ఫీల్డర్ ఎక్కడినించో పరుగెత్తు కుంటూ వచ్చి, ఆ బంతిని కాచ్ చేసి సంతో షంగా అరుస్తున్నాడు.

''వెధవన్నర వెధవ. వాడి ముఖం చూడు... ఆ కళ్ళ కింద తెల్లటి విభూతి పెట్టుకుని..'' అన్నాడు గోపాలం, తెండూల్కర్ అవుటవ టంతో కడుపుమండి.

''అతని ముఖానికేం! తెల్లగా చక్కహో అందంగా వుంది. ఇంకో విషయం. అది విభూతి కాదు. అయినా గోపాళం! నేను నీతో మాట్లాడుతుంటే పట్టించుకోవేం?'' అడిగింది భామ నెమ్మదిగానే అయినా కొంచెం కోపంగా.

తెండూల్కర్ పెవిలియన్లోకి నడిచి వచ్చే స్తుంటే, ఇంగ్లాండ్ ప్లేయర్లందరూ ఒకచోట చేరి ఆ కాచ్ పట్టిన ప్లేయర్ని అభినందిస్తున్నారు.

గిన్నెలో పకోడీలు అయిపోయినా, వాటి కోసం తడుముకుంటున్న గోపాలం- ''ఏవిటీ ఇక్కడ ఖాళీ గిన్నె పెట్టావ్?'' అన్నాడు, అత్త మీద కోపం దుత్తమీద చూపిస్తూ.



భామ చిరుకోపంతో ''నేను ఖాళీ గిన్నె ట్ట
లేదు. పకోడీలన్నీ బొక్కేసి, మీరే ళీ
చేశారు'' అన్నది.

ఈలోగా డ్రింక్స్ వచ్చాయి.

సరిగ్గా అప్పుడే, ఆంధ్రప్రదేశ్ ఎల టీ
బోర్డువారి సౌజన్యంతో, కరెంటు పోయిం
''ఏమిటి? టీవీ ఆపేశావ్..'' అ డు
గోపాలం విసుగ్గా.

''నేను టీవీ ఆపలేదు. అదే
పోయింది'' కసిగా అన్నది భామ.

రేట్లు పెంచేసి కరెంటు తీసేస్తున్న నాయ
డుగార్ని మనసులో తిట్టుకుంటున్నట్టున ప
గోపాలం. అందుకే అతను ఏమీ మాట్లాడ ను.

''టీవీలో వాళ్ళకి వాటర్ బ్రేక్. నకి
కరెంట్ బ్రేక్!'' అని, అలాటి సమయ లో
కరెంటు తీసేసిన నాయుడుగారి ప్రభు న్ని
మనసులోనే అభినందించింది భామ.

గోపాలం ఏమీ మాట్లాడలేదు. అతని కసి
గానే వుంది మరి.

''ఇవాళ ఎంతో కష్టపడి చకచకా మీక్కి ష్టైన
పకోడీలు చేశాను. నా కష్టం ప్రేమా గ ంచ
లేదు. పోనీ గుర్తించలేదనుకోండి. అమె కన్స్
లాగా మాట మాత్రంగానైనా థాంక్స్ ఉ చ్చు
కదా. అదీ అనలేదు. పోనీ థాంక్స్ చెప్ప ను
కోండి. నన్ను పట్టించుకోకుండా
చూస్తూ గిన్నె ఖాళీ చేశారు. పోనీ గి
ఖాళీ చేశారే అనుకోండి. కనీసం నేను
తిన్నానా లేదా అని కూడా చూడకుండా
చేసినవన్నీ మీరే బొక్కేశారు. పోనీ
ఎంతో బాగా చేశాను కనుక చేసినవన్నీ
మీరే తినేశారనుకోండి. నేను
మాట్లాడుతుంటే మీర
స్సులు మాట కలపటం
లేదు. పోనీ మీకు
మాట్లాట్టం సరిగ్గా రాదులే అని సరిపెట కుం
దామనుకున్నా, మీరు నా పుట్టిన జుకి
ప్రేమతో ఇచ్చిన చిలుకాకుపచ్చ రంగు ుకు
చీర కట్టుకున్నది కూడా గమనించలేదు గమ
నించకపోగా ఫిర్యాదుల మీద ఫిర్యాదులు పకో
డీలు ఎక్కువ చేయలేదనీ, కరెంటు తీసే నీ,
టీవీ ఆపేశాననీ... అసలు వాళ్ళు క్రి స్టేడ
కుండా డ్రింకులు తాగుతున్నప్పుడు ండా
ఏమిటీ మీ రుసరుసలు? ఎందుకు? ఎవ ుద
ఆ కోపం? ఏమిటి అసలు మీ ఉద్దేశ్యం? అని
గోపాలాన్ని ఢమఢా నాలుగూ అడిగేసి డిగే
సింది భామ.

గోపాలం బిత్తరపోయాడు. అతను కో
టానికి రెండు నిమిషాలు పట్టింది. రెండ మి
షాలూ పూర్తయ్యాక, బిత్తరపోవటం సి,

నెమ్మదిగా అన్నాడు.

''అమ్మ భామా! అలా మూతి అందంగా సున్నాలా పెట్టుకుని అమాయకంగా కనపడతావుగానీ, నువ్వు నిజంగా ఆడ దుర్యోధనుడివి. లేకపోతే మయసభలో డైలాగుల్లా ఆ మాటలేమిటి! లాగులేసుకునే మగాడిని, కనీసం మొగుడనే గౌరవం కూడా లేకుండా అలా ఖాళీ చెంబుతో కడిగేయటమేమిటి! అమ్మమ్మమ్మమ్మమ్మ!!'' అన్నాడు గోపాలం ఒక్కసారిగా హాశ్చర్యపడిపోయి.

భామ, తన తెల్లటి ముక్కుమీద ఎర్రటి కోపం నిప్పులు కక్కుతున్నా, బాపూ బొమ్మలా బోలెడు అందంగా వుంది.

''మాట మార్చి ఏదో హాస్యం చేస్తే మర్చిపోటానికి నేనేం చిన్నపిల్లనీ చితక పిల్లనీ కాదు. ఈ విషయం ఇవాళ అటో ఇటో తేలిపోవాల్సిందే!'' అన్నది.

భామ కోపంలో ఇంకా అందంగా వుంటుందని ఇందాక అనుకున్నాం కదా, అదే సరిగ్గా గోపాలం కూడా అనుకున్నాడు. భామ అతను కట్టుకున్న పెళ్ళామే కనుక, అలా అనుకుని ఊరుకోకుండా ఆమెను దగ్గరికి తీసుకుని- '' యూ ఆర్ సో బ్యూటిఫుల్ భామా!'' అన్నాడు.

''ఛీ! పో! అల్లరి పిల్లాడా! కరెంటు వుంటే టీవీ-లేకపోతే నేను. నువ్వంటే నాకు కోపంగా వుంది'' అన్నది. భామ గోపాలం మీద ప్రేమ వచ్చినా, కోపం వచ్చినా అతన్ని నువ్వు అంటుంది. గోపాలానికి అదొక గొప్ప సంకేతం.

''అయితే ఇది నిజం కోపం అన్నమాట. పకోడీలు చాలా బాగున్నాయి. నీ చీర కూడా చాలా బాగుంది. నువ్వు కూడా ముద్దొస్తున్నావ్. క్రికెట్ మేచ్ కూడా బాగుంది. కరెంటు వస్తే ఇంకా బాగుండేది..'' ఒక్కొక్క మాటే గూడ్సు బండి పెట్టెల్లా నెమ్మదిగా వస్తున్నాయి. ఆమె చేతికోసం గోపాలం తన అరిచేయి జాపాడు.

''అలా ప్రేమ నటించకండి. మీ దగ్గరనించీ నాకు సంజాయిషీ కావాలి'' అన్నది భామ కొంచెం దూరంగా జరుగుతూ.

గోపాలం నవ్వి అన్నాడు ''యస్! యువర్ ఆనర్! నీ డైలాగులన్నీ ఎన్టీఓడిలా అప్పజెప్పావ్. అజ్ఞానిని. మర్చిపోయాను. గుర్తు తెచ్చుకుని అన్నిటికీ జవాబులు చెబుతాను. ఈలోగా ఒక కప్పెడు కాఫీ ఇస్తావా?''

''ఇవ్వను కాక ఇవ్వను. కప్పెడు కాదు గుప్పెడు కూడా ఇవ్వను. మీరు సంజాయిషీ ఇస్తే కానీ ఏవీ ఇవ్వను'' అన్నది భామ తలంటు

సత్యం మందపాటి

పోసుకున్న తలమీద చిలకాకు పచ్చరంగు చీర చెంగు కప్పుకుని, కోపంలో అందంగా వున్న ముక్కునీ ముఖాన్నీ ఆ చెంగుచ ...న దాచేస్తూ.

''ఇస్తాను. సంజాయిషీ ఇస్తాను. నా సం... నాకిష్టమైన పకోడీలు చేసావ్. అది నామీద ...కు చాలా ప్రేమవుందని నిరూపిస్తున్నది. అది ప్రేమకి చిహ్నంగా నీకు రావలసిన పద్మభ...షణ్ ఎవార్డు. పకోడీలు చాలా చాలా బాగున ...యి. అందుకే నువ్వు తిన్నావా లేదా అని కూడా ...లో చించకుండా అన్నీ నేనే తినేశాను. ఆ సం ...టన నీ పాకశాస్త్ర ప్రావీణ్యానికొక పద్మవిభ...షణ్ ఎవార్డు. నువ్వు మాట్లాడుతున్నప్పుడు నేను ఎందుకు మాట్లాడలేదంటే మనకి మ... ...లు కలిశాయి. కనుక మాటామాటా క... ...టం మంచిది కాదని. మాటామాటాకలిస్తే ... ...గూ పొరుగూ కలిసి, ఆ మాటలు విని, ... కల హాన్ని కథాసరిత్సాగరంలా చెప్పుకుం... ...రని. నీలాంటి అందమైన భార్య మాట్లాడు... ...ంటే నాలాటి అనుకూలమైన భర్త మాట్లాడ... ...ండా వింటుంటే, అది అన్యోన్య దాంపత్య... అవు తుంది. భార్యాభర్తల అనురాగానికి అదో ... భార తరత్న ఎవార్డు. తర్వాత నీ పుట్టినరోజు... నేను కొన్న చిలకాకు పచ్చ రంగు చీర. నేను గ... ...ించ కపోవటమేమిటి? ఇందాకటి నించీ నేను చేతులు జాపుతున్నది, నిన్ను నా చేతుల్లో తీసు కుందామని కాదూ. నేనలా తహతహలా... ...ది ఆ చీరె చూసి కాదూ..''

''ఐ అబ్జక్ట్. అది నా చీర చూసి ... నీ... నన్ను చూసి కాదా..'' అడిగింది ...ామ సూటిగా.

''ఐ డోంట్ కేర్ ఫర్ యువర్ అబ్జ... ...్. ఆ చీరకి అంత అందం ఎక్కడినించి వ... ...ందీ? నువ్వు కట్టుకుంటే వచ్చింది. అది నా ... ...టితో చెప్పుఖ్కర్లేదు. నా కళ్ళల్లోకి ప్రేమగా ... ...ాడు. అవే చెబుతాయి'' అన్నాడు గోపాలం ఆమె కళ్ళల్లో కళ్ళు పెట్టి.

భామ గోపాలం చెప్పినట్టే అతని ... ...ల్లోకి ప్రేమగా చూసి, అతని దగ్గరగా జరిగి, అతని బుగ్గలు రెండూ గట్టిగా పిండి ''తియ్యగా మాటలు చెప్పి మోసం చేయుటం మీకు బాగా తెలుసు'' అన్నది. అని సన్నగా సంపెంగలా వున్న ముక్కుని, మరింత అందంగా చిట్లించింది.

ఆ అందాన్ని చూసిన మానవమాత్రుడు గోపాలం, చటుక్కున భామ బుగ్గమీద ముద్దుపెట్టుకున్నాడు.

''మా బామ్మని చూడాలని వుంది గోపాళం. నాలుగురోజులు బీమారం వెళ్ళిరానా?'' అడిగింది గోముగా.

ఈలోగా ఆ వీధిలోని ఎపిఎస్సిబి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి భార్య సౌజన్యంతో కరెంటు వచ్చి, టీవీ ఆనయింది. అప్పుడే అలిసిపోయిన ఇంగ్లండ్ బౌలర్ సౌజన్యంతో గంగూలీ సిక్సర్ కొట్టాడు. బంతి వెళ్ళి జనంలో పడింది.

గోపాలం భామని పక్కకి తోసి, ''వే టు గో..వే టు గో'' అని అరిచాడు.

అలా తనని హఠాత్తుగా విదిలించినందుకు అతన్నీ, అతను అన్నది ఇంగ్లీషులోనే అయినా ఏదో కాంగో కటాంగా భాషలా వినిపించినందున అతని మాటల్నీ, అర్ధం చేసుకోలేకపోయింది భామ. చటుక్కున లేచి వెళ్ళి కోపంగా టీవీ ఆపేసింది.

''అదేమిటి? మనవాళ్ళ స్కోరెంతో చూడనీ..'' అంటున్న గోపాలం చేతిలోని రిమోట్ కంట్రోల్ తీసి బొడ్లో దోపుకుంది భామ. రిమోట్‌తో పాటూ చీర చెంగు కూడా బొడ్లో దోపుకుని, రెండు చేతులూ నడుం మీద పెట్టుకుని నుంచున్న భామ, ''మీరజాలగుండా నా ఆనతి'' అంటున్న సత్యభామలా కనపడింది గోపాలానికి.

''బోలెడు కట్నమిచ్చి పెళ్ళి చేసుకున్న నేను ముఖ్యమా? బెట్టింగులతో ఆడే ఆ క్రికెట్ మేచ్ ముఖ్యమా మీకు? అలా తల దించుకోకండి. నావేపు చూసి మాట్లాడండి'' అన్నది.

గోపాలం కొంచెం తమాయించుకుని, ఒక చిరునవ్వుని చిందించి, సోఫాలో తన పక్కనే చోటు చూపించాడు. ''ఇలా కూర్చో చెబుతాను'' అన్నాడు.

''ఆఫీసులోని మీ సేల్స్‌మెన్‌షిప్‌ని నా దగ్గర చూపించకండి. నేను ఇక్కడే నుంచుని వింటాను. నేనడిగినదానికి జవాబు చెప్పండి!'' అన్నది.

''ఈమధ్య మన వయసులోనే వున్న భార్యాభర్తల గురించి ఒక సైకాలజి మేగజైన్‌లో చదివాను. భార్యకి భర్త పక్కన కూర్చుని కబుర్లు చెప్పుకోవాలని వుంటుందనీ, భర్తకి పడకగది బాగోతం మీదే మనసు వుంటుందనీ. ఆఫ్‌కోర్స్ అది క్రికెట్ మేచ్ లేనప్పుడనుకో. ఎందుకో ఆ ఎనాలిసిస్ నిజమనిపిస్తుంది నాకు. అందువల్ల అది ఆడదానివైన నీ తప్పూ కాదు, మగవాడ్నైన నా తప్పూ కాదు. కొండని తవ్వి ఈ ఎలుకని పట్టిన ఆ సైకాలజిస్టులదీ కాదు..''

''మళ్ళీ మాటలతో మీరు గారడీ చేస్తున్నారు. అదే నాకు నచ్చదు'' కోపం నటిద్దామనుకున్నా, ఆమె ఎర్రటి పెదవుల మధ్య సన్నగా దాగిన చిరునవ్వు ఆమెకి కోపం పోయినట్టు చెబుతూనే వుంది.

గోపాలం కూడా నవ్వాడు. ''ఏదయితేనేం! నీ అలక అటకెక్కింది. నాకదే చాలు..భామా! ఒక్కసారి నా దగ్గరికి రావా'' అన్నాడు ప్రేమగా గోపాలం.

''వస్తాను. మా బామ్మని చూట్టానికి నన్ను బీమారం పంపిస్తానంటే..''

''ముందు దగ్గరికి రా..''

''ముందు మాటివ్వండి..'' అన్నది కొంచెం దూరంగా వెడుతూ.

''సరే అలాగే వెడుదువుగాని, అదేం భాగ్యం..''

''ప్రామిస్..''

''చెప్పానుగా. ఎప్పుడు వెళ్ళాలని వుంటే అప్పుడే వెళ్ళు..'' ఆమె కోసం చేయి జాపాడు గోపాలం.

''రేపు సోమవారమే వెడతాను...'' ఇంకొంచెం దూరంగా జరిగింది భామ.


''రేపు సోమవారం కాకపోతే ఎల్లుండి శనివారం దాకా ఆగి వెళ్ళు..''

''లేదు. రేపు సోమవారమే వెడతాను..''

''అలాగే! రేపు సోమవారమే వెళ్ళు. బస్సెక్కిస్తాను..'' దగ్గరికి రమ్మని చేయి వూపాడు.

''నాకు బస్సు ప్రయాణం పడదు. రైల్లోనే వెడతాను..'' అంది భామ నవ్వుని పమిట చెంగున దాచుకుంటూ.

''అలాగే! రైల్లోనే వెళ్ళు..'' అన్నాడు గోపాలం అసహనంగా.




''థాంక్స్ గోపాలం!'' అని గోపాలానికి షేక్‌హేండ్ ఇచ్చింది భామ. ఇచ్చి వెంటనే వెనక్కి వెళ్ళిపోయింది.

''అన్యాయం. నన్ను నమ్మించి మోసం చేశావ్. నువ్వు పెద్ద డిప్లోమేట్‌వి!'' అన్నాడు నిరుత్సాహపడిన గోపాలం, మళ్ళీ టీవీ ఆన్ చేస్తూ.

అప్పుడే ఇండియన్స్ ఆలవుట్ అవటం వల్ల, క్రికెట్ మేచ్ కూడా అయిపోయింది. ★